# నాకో మొగుడున్నాడు

పద్మిని

ఒకటి... రెండూ... మూడు... లెక్కపెట్టుకుంది కల్యాణి. నోట్లన్నీ డబ్బాలో పెట్టి, చేతిలోని చిల్లర చప్పుడు కాకుండా డబ్బాలోకి వదిలింది. డబ్బా గట్టిగా మూత పెట్టి చీరల అడుగున దాచేసింది.

మూడు వందల రూపాయలు! కల్యాణి కళ్ళముందు మెదిలాయి. భారంగా నిట్టూర్చింది!

ఇంతలో గడియారం ఠంగుమని తొమ్మిది గంటలు సూచించడంతో గబగబా వంటింట్లోకి వెళ్లింది. అప్పటికే చెల్లెళ్ళు శిరీషా, కుసుమా, తమ్ముళ్ళు సుధాకర్, వేణు భోజనానికి ఉపక్రమించేస్తున్నారు. వంట్లింట్లోకి వచ్చిన కల్యాణిని చూడగానే "అదేమిటే కల్యాణీ ఈ రోజు ఆఫీసుకు వెళ్ళవా ఏమిటి? తొమ్మిదవ్వస్తూంది బస్ దొరకద్దూ" అంది కల్యాణి తల్లి, కల్యాణికి పీట వాలుస్తూ. వాల్చిన పీటమీద కూర్చుని "ఎందుకు వెళ్ళమా? పెట్టు" అంది. "అయినా నీ పిచ్చిగానీ అక్కకేమే? బస్ దొరక్కపోతే ఆటోలో వెడ్తుంది లేదంటే టాక్సీలోకూడా వెడ్తుంది." అంది పెద్దచెల్లెలు శిరీష ఎత్తిపొడుపుగా. కల్యాణి చెల్లెలువంక కోపంగా చూసింది. అక్కవంక నిర్లక్ష్యంగా చూస్తూ "నీ కోపం ఎవడికి లెఖ్ఖలే" అన్నట్లుగా చూసింది శిరీష. కల్యాణి తల్లి ఆ మాటలకు "సంపాదించుకుంటుంది, ఎందులోనైనా వెడ్తుంది. నువ్వూ సంపాదించు" అంది కల్యాణికి అన్నం వడ్డిస్తూ, రెండోకూతురి వంక చూస్తూ. "ఊఁ అల్లాగే" అంది శిరీష ఈసడింపుగా. ఆ ఈసడింపులోని అర్థం కల్యాణి మనసు కలుక్కుమనేట్టుగా చేసింది. తన కిష్టమైన అవ పెట్టి వండిన అరటి కాయకూర కలుపుకుంటూ అప్రయత్నంగా చెల్లెలివంక చూసింది. వయసు అందంతో మెరిసిపోతుంది. నొక్కులజుట్టు రెండు జడలుగా వేసుకుంది. కళ్ళు మీనాల్లా తళతళలాడుతున్నాయి. బొద్దుగాఉన్న ముద్దబంతి పువ్వులా ఉంది శిరీష. ఆ జుట్టూ! ఆ సొగసూ! ఆ వయసుదికదా... ఆ వయసు దాటితే ఆ సౌందర్యమే ఉండదా? శిరీష తన చెల్లెలేగా. దాని అందం తనకు లేదా?... ఏమిటో ఊహావచ్చిన ఇన్నేళ్ళకి ఈ ముప్ఫయవపడిలోపడి తను అందం గురించి ఆలోచిస్తూంది —

— "అదేమిటే అప్పుడే నీ తలలోంచి నెరసిన వెంట్రుకలు కనబడుతున్నాయి?" కల్యాణీ, వెనుకవైపునుంచి వచ్చిన కల్యాణి బామ్మ ఎవరో అడిగినట్టు పుటుక్కున్న తెంపి చూపించింది.

కల్యాణి ఆలోచనలను ఆ తెల్లవెంట్రుకలు వెక్కిరించాయి!

"ఆఁ ఈ కాలం కొబ్బరినూనెల మహత్యమండీ. అవి నూనెలా? అందుకే అలా నెరిసిపోవడం" కల్యాణి తల్లి అత్తగారికి వివరిస్తూంది.

"వెధవన్నర కాలం వచ్చిపడిందికదా లేకపోతే ఇంతింత చిన్నపిల్లలకి తలలు నెరవడమేమిటే?" ఆశ్చర్యపడ్తూ, ఆ తెల్లటి వెంట్రుకలు బయటపడేసి చేతులు కడుక్కోడానికి వెళ్ళిందావిడ. వెళ్తున్న బామ్మకేసి చూస్తూ— "నీ కన్నా చిన్నదాన్నే కావచ్చు బామ్మా. కానీ చాలామందికన్నా పెద్దదాన్ని" అస్పష్టంగా అనుకుంది కనులకు కన్నీటితెర, గొంతుకలో దుఃఖపుపొర అడ్డుపడగా!—

* * *

టాంక్ బండ్ మీద విహరించేవారిని 'హుస్సేన్ సాగర్' చల్లని గాలితో పలకరిస్తూంది.

ఆ గాలి తగలగానే కల్యాణికి ప్రాణం లేచి వచ్చినట్లైంది. ఊపిరాడని ఈ 'భాగ్యనగరపు' గదుల్లో మగ్గిపోవడం ఓ సజీవ నరకం! గాలికి ఎగిరిపోతూన్న పమిటను అదుపులో పెట్టుకుంటూ మెల్లిగా నడవసాగింది కల్యాణి. రోడ్డుమీదనుంచి నిరంతర ప్రవాహంలా కార్లూ, లారీలూ, బస్‌లూ ఒకటేమిటి? ప్రపంచాన్ని ఓ చిన్న సైజులో ఈ భాగ్యనగరంతో అమర్చి ఉంచాడా భగవంతుడు అనిపిస్తుంది!

పేవుమెంట్ మీద కిలకిలలాడుతూ నడుస్తూన్న జంటలు! చిలకపలుకు లొలుకుతున్న పిల్లలు! అలా పరీక్షగా చూస్తూ నడుస్తూంది. జీవితంలోని ఆనందానికి నిర్వచనం ఇదేకాబోలు... ఏమిటో తన మనసీమధ్య అస్సలు స్థిమితంగా ఉండడంలేదు ఏమిటేమిటో ఆలోచనలు! ఒకదానితో ఒకటి పొందు కుదరని ఆలోచనలు. ఈ ఆలోచనలకు అంతం ఎప్పుడు? తనకు పెళ్ళైనాడు. పెళ్ళి!... ఈ మాట తలుచుకోగానే కల్యాణి పెదవులమీద విరక్తితో కూడిన దరహాసం ఉదయించింది. తనకు పెళ్ళవుతుందా? అయినా వయసులో ఆలోచించని ఈ పెళ్ళిమాట తనని ఇప్పుడు కలవరపెడ్తుందేమిటి? కొరడాతో ఎవరో ఛళ్ళున కొట్టినట్లైంది. తనకు వయసు దాటిపోయిందా? లేదు లేదు తనింకా చిన్నదే! తనకన్నా పెద్దవాళ్ళు ఈ లోకంలో చాలామంది ఉన్నారు. అవును ఉన్నారు. గబగబా ఎవరో తరిమివేస్తున్నట్టుగా అనుకుని సమాధానపడి స్థిమితపడింది. నిజానికి తన జీవితంలో 'కన్నె కలలు' — ఇంతవరకూ కలిగేంత తీరుబాటూ నువ్వొక ఆడపిల్లవే నీకూ భవితవ్యంమీద ఊహాగానం చేసే అధికారం ఉందనిచెప్పే ఆలోచన ఎప్పుడూ రాలేదు బి. ఏ. పాసవ్వగానే నాన్న రిటైర్ కావడం, ఆస్తులు లేకపోవడం, నాన్న పెన్షన్ చాలకపోవడం, ఆ ఇంట్లో బ్రతికేవాళ్ళు పదిమంది కావడంతో తను ఉద్యోగం చేయవలసి వచ్చింది. అంతే ఏ శుభముహూర్తాన ఈ ఉద్యోగం వెయ్యడం మొదలుపెట్టిందో కాని ఇప్పటికి వచ్చి విముక్తిలేదు. కాదు విముక్తి రాదు! ఇదే సరైనమాట.

తనను ఇంట్లో ఎవ్వరూ ఓ ఆడపిల్లగా గుర్తించరు; అని మొన్న మొన్న తెలుసుకుంది. ఓ నాలుగు నెలల క్రితం అనుకుంటా శిరీషకు ఓ సంబంధం వచ్చింది ఆఫీసులో 'గానుగెద్దులా' పనిచేసి అలసివచ్చిన తనతో ఆదరాబాదరా అమ్మ చెప్పింది "ఒసేఁ కల్యాణీ మన శిరీషకు చాలా మంచి సంబంధం వచ్చిందే". ఏమిటో, అకస్మాత్తుగా ఈ మాటలు వినేసరికి తన నరాలు అనుకోకుండా బాధపడ్డాయి. 'శిరీషకు పెళ్ళా!' ఆశ్చర్య

పడింది. కాఫీ కప్పు అందిస్తూ "అవునే అది ఇంకా చిన్నపిల్లేననుకున్నావా ఏమిటే ? ఇరవై ఏళ్ళు దాటుతున్నాయే''

తన వయసెంతో తెలిసింది ! అర్థంలేని బాధ! విప్పి చెప్పుకోలేని అసూయ! అందుకే తన కనుబొమ్మలు ముడిపడ్డాయి''అందుకని''

''అందుకని ఏమిటే పిచ్చిమొహం దానికి పెళ్ళి చేసేద్దామని. వాళ్ళంతట వాళ్ళ వచ్చారు. పిల్ల నచ్చిందని, అప్పటికప్పుడే చెప్పారు. లక్షణమైన ఉద్యోగం పిల్లవాడిది. ఏమిటో ఇన్నేళ్ల నా కాపరంలో ఒక్కనాడు పచ్చతోరణం కట్టి శుభకార్యం చేసి ఎరుగను. కనీసం ఇప్పుడైనా ... '' ఏమిటో చెప్పుకు పోసాగింది అమ్మ. తన మనసు పరిపరి విధాల పరుగెత్తసాగింది. బేలపడిపోతూన్న మనసుని చిక్కబెట్టుకుంటూ ''ఊఁ బాగానే ఉంది. నేను ఏంచెయ్యను ? చేసేయండి పెళ్ళి'' కష్టంమీద అంది.

''బాగానే ఉందే, సామెత చెప్పినట్లుంది. నువ్వు పూనుకోబోతే పెళ్ళి ఎట్లా అవు తుందే '' '' అంటే '' అడిగింది అర్థం కానట్లుగా. ''అదికాదే ఈ గడ్డుకాలంలో ఏదైనా ఊరికే వస్తుందేమో కానీ ''పెళ్ళి కొడుకులు'' ఏమీ ఇవ్వకుండా వస్తారా ? నాన్నగారా పెద్దవారయ్యారు. ఎవ్వరూ సాయం చెయ్యరు. నువ్వే చూడాలి'' అంది. తనకు తెలియకుండానే వచ్చేసింది కోపం. శిరీషే కూతురన్నమాట. దానికే సుఖపడే హక్కు ఉంది. తను కూతురు కాదు. తన గురించి అమ్మ ఎప్పుడైనా ఇలా ఆలోచించిందా ? ఆలోచిస్తే తను ఇలా ముదిరి పోయిన కన్యగా నలుగురులో నేళాకోళం పాలు కావల్సి వచ్చేదా? అందంలేని ఆడదాన్ని చూస్తే ఈ లోకానికెంత నీసం !—అందుకే ఆ కోపంలో ఆ మాటలే అడిగేసింది. యోగినిలా కోరికలు లేనట్లుండే తనలో ఇన్ని ఆలోచనలు ఉంటా యని కనిపెట్టలేని కన్నతల్లే తికమకపడింది. అందుకే ''ఏమిటే ఆ మాటలు. నువ్వు ఎందుకలా అనుకుంటున్నావ్'' అంది. ఇంకేం



చెప్పలేక అక్కడి నుండి వెళ్ళిపోయింది. ఆ తర్వాత శిరీషకువచ్చిన సంబంధం ఏమయిందో తనకు తెలియదు. అందుకే శిరీషకు తనంటే కోపం. తన మధ్య డబ్బు ఎవరికీ తెలియకుండా పోగుచెయ్యడం మొదలు పెట్టింది. ఎందుకూ? పెళ్ళి చేసుకోడానికి. పెళ్ళి చేసుకుని?—తనకు తనే ప్రశ్నించుకుంది కల్యాణి. అందరూ ఎందుకు పెళ్ళి చేసుకుంటున్నారో అందుకే. ఏం? తను ఎందుకు పెళ్ళి చేసుకోకూడదూ? పెళ్ళి ఒక్కటే జీవితానికి పరమార్థమా? ఏమో తనకు తెలియదు. విరుద్ధ భావాలు మనసులో తుఫాన్ రేపుతున్నాయి.

—ఎందుకో చటుక్కున కల్యాణికి తన చెల్లెలు శిరీష జ్ఞాపకం వచ్చింది. ఏమిటో తను మరీ పిచ్చిదై పోతుంది! చిన్నతనం శిరీషది. కోరికలకూ—కలలకూ పెనవేసుకు పోతూంది అమాయకంగా. డబ్బు అన్నది లేకపోవడం వల్ల శిరీష వాటినుండి విడదీయబడుతుంది. అయినా తనకు చిన్నప్పటినుండి ఎప్పుడూ పెళ్ళిమీద ధ్యాస లేనేలేదు సైన్స్‌లో మంచి మార్కులు తెచ్చుకుని డాక్టరై, ఊళ్ళు ఏల్దామనుకుంది. నీ లాంటి వాళ్ళకు ఏం కొరత అన్నా—మా అవి, ఆ సైన్స్‌లోనే తక్కువ మార్కులు వచ్చాయి. డాక్టర్ కోరిక మూలబడింది. ఆర్ట్స్ చదివి, గుమాస్తాగిరి చేతబట్టింది. శిరీష తనలాకాదు ముందు నుండీ దాని తరహా వేరు. పాపం! ఏదోలా ఎప్పుడో దానికి పెళ్ళి చేసేస్తే తన మెదడు అది ఎప్పుడూ మర్చిపోలేదు.. హుసేన్‌సాగర్ మీదుగా వచ్చే శీతలపవనం కల్యాణి మనసును చల్లబరుస్తోంది

“ఏదన్నా పెరిగ్గా పట్టుకోలేవు నేనే పట్టుకుంటానన్నానా” అంటూ తన ముందునుంచి వచ్చేస్తున్న మాటలకు ఉలిక్కిపడింది కల్యాణి. తన ఎదురుగా ఒకావిడ పిల్లవాణ్ణి గదమాయిస్తూ వేలమీదవున్న ప్యాకెట్టు తీస్తూ తలపైకెత్తింది. లైటు వెలుగులో ఆమె ముఖం చూడగానే కల్యాణి “శశికళ” అంది ఆనందంగా. ఆ పిలుపు విని ఆవిడమాదా ఎంతో ఆనందపడుతూ “కల్యాణీ నువ్వాటే? ఎవరో అనుకున్నా. అబ్బ! ఎంత కాలానికి. రా... అలా నుంచునే ఉన్నావే ఆ సిమెంట్ బల్లమీద కూర్చుందాం రారా” అంటూ ఇద్దరూ ఓ ఖాళీగా వున్న సిమెంటు బెంచీ కోసం చూసి, కూర్చున్నారు. తన ఇద్దరి కొడుకుల్ని ప్రక్కన కూర్చోబెట్టుకుంది “ఊం

# నాకూ మొగుడున్నాడు

ఇప్పుడుచెప్పు విశేషాలు” అంటూ కల్యాణివైపు తిరిగింది. కల్యాణి పరీక్షగా శశికళవైపు చూడసాగింది, సన్నగావుండే శశికళ లావెక్కింది. ఇప్పుడే అందంగావుంది. చిన్నప్పుడు చీపురుపుల్లలా వుండేది. అప్పుడే అది ఇద్దరు పిల్లల తల్లి “ఏమిటేబాబు, అంత పరీక్ష పెడుతున్నావు” గలగల నవ్వుతూంది శశికళ. ఆ నవ్వులో అతిశయం ఇమడకపోలేదు. కల్యాణికూడా సర్దుకుని “ఆఁ ఏంలేదు. ఇక్కడే ఉంటున్నావా?” అంది “ఉంటున్నావా తప్పు. ఉంటున్నాం ఈ హైద్రాబాద్ లోనే.” “ఆహాఁ ఈ ఊళ్ళోనే ఉంటున్నా నాకు తెలియదుసుమా” ఆ మాటలకు శశికళ నాలుక చప్పరిస్తూ “ఈ రాజధానిలో తెలుసు



“మన రచనలు సమాజవికాసానికి దోహదం చేస్తూ—సినిమా నిర్మాణానికి అనుగుణంగా ఉండాలి...కానా”

కోడం మాటలటే. అదిసరే నువ్వు ఒకర్తివే వచ్చావా ఏమిటే? మీవారెక్కడికైనా వెళ్ళారా మావారిలాగే” మళ్ళీ నవ్వింది. కల్యాణి కెందుకో బాగా చిన్నతనమనిపించింది “పెళ్ళాఁ నాకింకా పెళ్ళేకాలేదు. పెళ్ళికాందే ఆవారు ఎలావస్తారు” అంది నవ్వడానికి ప్రయత్నిస్తూ. “వ్వాట్!” కళ్ళింత ఆశ్చర్యపడబోయి తమాయించుకుంది.

“ఆహాఁ అయితే నువ్వు ఒక్కర్తివే ఉంటున్నావా?”

“లేదు మావాళ్ళతోటే ఉంటున్నాము” అంది సాధారణంగా

“ఐ. సీ” అంది అర్థమయినట్లుగా, కాలుమీద కాలు వేసుకుని దర్పాన్ని సూచిస్తూ.

ఇంతలో శశికళ కొడుకు ఐస్‌క్రీమ్ అమ్మేవాడిని చూసి చెంగున గెంతుతూ “అమ్మా, ఐస్‌క్రీమ్” అరిచాడు, ఆ తొక్కిసలాటలో వాడుకాస్తా శశికళ చేతిలోని ప్యాకెట్ తొక్కిపారేశాడు. “ఛ! ఛ! కాని అరగంట కాలేదురా” అంటూ విసుక్కుంటూ తన దగ్గరున్న ఆ పెద్ద హాండ్‌బాగ్ తెరచి “ఇదుగో” అంటూ డబ్బు లిచ్చింది. వాళ్ళు గెంతుకుంటూ ఐస్‌క్రీమ్ వాడి దగ్గరకు వెళ్ళిపోయారు. ‘ఉష్’అంటూ ప్యాకెట్టు మళ్ళీ సరిచేసింది. “అబ్బబ్బ! ఈ పిల్లలకి ఇంతింతగారాలు, అపురూపాలు మప్పుతూంది మా వారేసుమా, ఆయనకి వల్లమాలిన ప్రేమ అనుకో పిల్లలంటే. ఇంక చేతిలోకి డబ్బు వచ్చిందంటే ఆపలేంకదా, ‘ఆదెంభర్స్’, మంచినీళ్ళకన్నా అన్యాయం. ఇంకనేనన్నా, పిల్లలన్నా అదేం ఎంత ఇదో చెప్పలేం. ఇదుగోచూడు. ఈ వేసవి వచ్చిందంటే చాలు క్షణం ఇంట్లో ఉండనివ్వరుకదా. స్కూటర్ మీద ఇయ్యమంటూ సన్నా పిల్లల్నీ షికారు అంటూ తీసుకువెళ్ళిపోతారు. చాలా మంచి అయనలే. నిత్యం క్రొత్త పెళ్ళి కొడుకులా ఉంటారనుకో. రాత్రి అయిందంటే చాలు మల్లెపూలదండా ... అరే ఇవన్నీ నీతో చెప్పేస్తున్నానేమిటే? నీకింకా పెళ్ళే కాలేదుగా ఏం అర్థమవుతాయి?” అంది తనో జోక్ వేసినట్టు గట్టిగా నవ్వుతూ. ఆ మాటలు కల్యాణి మనసును ఎక్కడ దెబ్బ తియ్యాలో అక్కడే దెబ్బ తీసాయి. మనసు బాధగా మూలిగింది! మనోభావాల్ని తమాయించుకుంది. నవ్వడానికి ప్రయత్నిస్తూ “సరే ఇంతకూ మీ వారేంచేస్తున్నారిక్కడ? నీ పెళ్ళి ఎప్పుడైంది?” అడిగింది.

“నా పెళ్ళా — చూసావా మీ నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయిందంటూ వెళ్ళిపోయావు అప్పుడే అయింది నా పెళ్ళి. అంతా సడన్‌గా అనుకోకుండా కుదిరిపోయిందనుకో, బేంక్‌లో ఉద్యోగం. మంచి జీతం; చాలా ఆస్తిపరులు వాళ్ళు. ఒక్కడే కొడుకు. మా వాళ్ళేం తక్కువ ఇవ్వలేదులే ఏభై వేలు ఇచ్చారు” అంటూ అడిగినవీ అడగనివీ గడ గడ చెప్పేసింది శశికళ.

అనాలోచితంగా నిట్టూర్చింది కల్యాణి.

ఇంతలో ఐస్‌క్రీమ్ తినేసిన ఇద్దరు కొడుకులు చెంగు చెంగున వచ్చేసి కూర్చోబోయారు. “శ్రీరామచంద్రా! ఈ చీరలు

(42వ పేజీ చూడండి)



## రమేష్ పాడిన పాట!

"అమ్మమాట, తాత—మనవడు, వినాశా, సంసారం—సాగరం, గంగ—మంగ" చిత్రాలకు సంగీత దర్శకుడిగా పనిచేసిన రమేష్‌నాయుడు మధురమైన కంఠం కలిగిన వ్యక్తి అన్న విషయం "చందన"లో ఆయన పాడిన పాట విన్నప్పుడు గాని తెలియు లేదు.

"ఏ రాను చక్కని బంగారు బొమ్మ
నీ రాత రంపపుకోత ఆయునా
నీవారు, నా వారు, నెత్తిన
నిప్పులు పోశారే, కత్తులు
గుండెల్లో గుచ్చారే
నెత్తుటిలో ముంచెత్తారే"

ఈ పాటలో ఎంత బాధ యిమిడియున్నదో గుర్తించారో, ఆ బాధను ఎంత భావగర్భితంగా రమేష్‌నాయుడు తన కంఠంలో పలికించారో, ఆ పాట విన్నప్పుడు కన్నీళ్ళు కార్చక మానరు. "చందన" చిత్రానికి జీవనాడి యీపాట అన్నారు. నిర్మాత, దర్శకుడు గిరిబాబు.

—శ్రీనివాస్.

పొట్టనబెట్టుకుంటే కానీ తనివితీరేట్టు లేదే మీకు" అంది.

కల్యాణి శశికళ ఒడిలోని చీరల ప్యాకెట్టు తీసుకుంటూ "ఏమిటే షాపింగ్ చేసావా?" అంది.

"ఆఁ షాపింగే చేసాను చెప్పానుగా మావారి సర్దాలు. ఆయనతో షికారుకు వెళ్తుంటే నా చీరలు మాంచి వెరైటీగా ఉండాలట. అందుకని ఇదుగో ఈ చీరలు, తీసేసుకున్నారు ఏదో జీతంకాక పైన వచ్చింది. డబ్బు మాకు చేతిలో క్షణం నిలవదుగా. ఏమైనా అంటే వయసులో ఉన్నప్పుడే సర్దాలు ముసలితనంలో ఏం సర్దాలు తీరుతాయి? అంటారు" అంది—ఆకళ్ళల్లో మెరుపు! కల్యాణి మనసులో ఏదో బాధ!

—"చూడు" చీరలు తీసి చూపించింది. మెత్తగా గుజ్జులా ఉన్న ఆ సిల్కు చీరలు కల్యాణి కాటన్ చీర మీద, పాముల్లా జారిపోతూ ఆమె హృదయాంతరాళాన్ని కాటు వేస్తున్నాయి!

"బాగున్నాయే" అంటూ ఇచ్చింది.

"ఊఁ సరే మన (ఫ్రెండ్స్) ఎక్కడైనా కనబడ్డారే నీకు" అడిగింది.

"ఉహూ" అంది కల్యాణి కనబడలేదన్నట్టుగా.

నాకు తెలిసినంతవరకూ అందరికీ పెళ్లి ళ్ళె యి '-ఇంటర్ బంయ్' మన్న

# నాకూ మొగుడున్నాడు

(14వ పేజీ తరువాయి)

స్కూటర్ హారన్ శబ్దం. "—అదుగో ఆ స్కూటర్ హారన్ శబ్దం మావారిదే. ఒరే శ్రీధర్ చూడు డాడీది కాబోలు, అదుగో అక్కడున్నట్టున్నారు పిలు" అంటూ పెద్ద కొడుకును పంపించింది. ఆమె పెదవులు దరహాస చంద్రికలతో మెరిసి పోతున్నాయి! ఆమె చూస్తుంది కల్యాణి ఉనికే తనకు పట్టనట్టు. కల్యాణి మటుకు, శశికళను పరీక్ష పెడ్తూంది "ఎంత అందమొచ్చింది? ఎండిపోయినట్టుండే శశికళ ఇంత అందంగా మారుతుందని శశికళే అనుకుని ఉండదు"— 'నే చెప్పలే, మావారే, ఎవరో ఇంటిలో ఏదో చెప్పాలని మమ్మల్ని ఒక్కక్షణం ఇక్కడ తిరగమన్నారు. క్షణం అంటే ఈయనగారి డిక్షనరీలో ఆ ఫెనవర్ అన్నమాట.' నవ్వింది మళ్లీ కల్యాణివంక చూస్తూ. ఇంతలో శశికళ భర్తవచ్చాడు. స్కూటర్‌మీదే కూర్చుని ఉన్నాడు స్కూటర్ ఇంజను డబడబమని శబ్దం చేస్తూనే ఉంది! శశికళ "వస్తాను కల్యాణీ, ఇంకా ఎప్పుడోయ్ త్వరగా పెళ్లి చేసుకుని మాకు సప్పన్నం పెట్టేయ్" అంటూ నవ్వుతూ ఓ ఉచితసలహా పారేసి మొగుడు వెనుకగా కూర్చుంది. 'రంయ్' మంది స్కూటర్ జానపద కథల్లోని ఎగిరే గుర్రంలా! శశికళ ఉచిత సలహాకి కల్యాణి హృదయం మటుకు భగ్గుమంది.

—"ఇంకా ఎప్పుడోయ్ అట, మా నాన్న నీ నాన్నలా ఏభై వేలు, అరవై వేలుపోసి పెళ్ళి కొడుకుని కొనగలిగే వాడైతే నేనూ నీ కన్నా బాగానే కబుర్లు చెప్పుదును" అనుకుంది.

"బాగా చీకటి పడడంతో విరసంగా బయలుదేరింది. ఎప్పుడూ ఇంత చీకటిపడి ఇల్లు చేరలేదు, ఇంటిదగ్గిర కంగారు పడ్తారేమో" అనుకుంటూ, లేచింది. ఎవరో బెంగాలీ అమ్మాయి అనుకుంటా భర్త చేతులోచేతులు వేసి దొండపళ్ళలా లిప్‌స్టిక్‌తో తయారు చేసుకున్న పెదాలతో కబుర్లు చెప్తూ హంసలా కల్యాణిముందు కదిలిపోయింది.

కల్యాణి మటుకు విసుక్కుంది "సరే లేవమ్మా. ఆతగాడు నీ భర్త అని తెలుసులే."

## 2

రోజులు దొర్లిపోతున్నాయి. కల్యాణిలోని ఆలోచనలు పెరిగిపోతున్నాయి. 'పెళ్ళిపిచ్చి' పట్టినదానిలా మారిపోయింది కల్యాణి. జీతం అంతా ఇవ్వకపోవడంతో ఇంట్లో అసంతృప్తి బయలుదేరింది. అందరూ తనను ఓ పరాయిదానిలా చూస్తున్నారు— ఆఫీస్‌లో కూర్చుని ఆలోచిస్తూంది కల్యాణి.

"గురు మన 'ఓల్డ్‌మిస్' ఏమిటి చెప్మా విరహవేదన అనుభవిస్తున్నట్టుంది."

"ఆ ఏ మహారాజు దొంగిలించాడో ఆ హృదయరాజ్యాన్ని".

గుసగుసల నవ్వులు

కల్యాణి చివాల్న చూడబోయింది! కానీ మానేసింది. నిత్యం తెలిసిందేగా వీళ్ళ గోల!

"ఒరే నిన్నమధ్య మ్యారేజి బ్యూరో వాళ్ళ దగ్గరకువెళ్ళి "పెళ్ళికొడుకు కావలెను" అన్న ప్రకటన ఇచ్చివచ్చిందిరా".

మళ్ళీ నవ్వులు!

"ఒరేయ్" పెళ్ళికొడుకు నీ కెందుకురా? ఒకడి సందేహం!

"నాక్కాదురా లోకకల్యాణార్థం!" అవతలవాడి వ్యంగ్యం.

'ఛీ! ఛీ! వీళ్ళు మనుష్యులుకారు. నరరూప రాక్షసులు! ఏం వీళ్ళకిమటుకు అక్కలూ చెల్లెళ్ళూ వుండరూ. ఆ ప్రసాదరావుకి సంభైవీళ్ళు ఉండమ్మ, ఇంకా పెళ్ళి చేసుకోకుండా ముదిరిపోతున్నాడు బెండకాయిలా, వాడూ తనని అనేవాడే. అయినా

ఈ గొడవంతా తను నాలుగు రోజులక్రితం ఆ 'మ్యారేజి బ్యూరో' వాళ్ళదగ్గరికి వెళ్ళినప్పుడు ఈ ప్రసాదరావు చూసాడు. అదీ గొడవ. వయసు ఎంతవచ్చినా బుద్ధిమటుకు రాదు! ఇలా గడిపేస్తారు దర్జాగా. భారంగా నిట్టూర్చింది– "ఏమిటీ లోకం? ఆఖరికి ఆ 'మ్యారేజి బ్యూరో' వాడుకూడా తనకే పెళ్ళికావాలని అనుకోలేదు, తన చెల్లెలికేమో అనుకున్నాడు. అందరికీ తనంటే లోకువ! ఎందుకనీ? పెళ్ళి కాకుండానే ముదిరిపోయిందనేగా అందుకే తనను చిన్నబుచ్చుతున్నారు. ఈ పురుష పుంగవులంతా కట్నాలు తీసుకోమని చెప్పి అంతంత ఉద్యోగాలు చేసుకుంటూ, అన్నేసి ఏళ్ళువచ్చినా తండ్రి చాటుపిల్లలా తల్లినీ తండ్రినీ వెంటవేసుకుని కట్నంకోసం తిరక్కుండా ఆదర్శంగా పెళ్ళిచేసుకుంటే తనలాంటి వాళ్ళు ఎందుకుంటారు? తనని అనే ఈ వెధవలకి బుద్ధి చెప్పేనాథుడేడి? అయినా అమ్మకీ నాన్నకీ ఉండాలి ఎంతసేపూ తన సంపాదనమీదే దృష్టి..." ఇంతలో ఆఫీసర్ పిలుపు వచ్చే ిరికి. కల్యాణిలోని భావన ం దానం ి అదే ఆగిపోయింది.

* * *

ఏమిటో ఈ ప్ర ంచంనుండి దూరంగా పో యి ఏ సన్యాసుల్లోనో కలిసిపోతే ఎంత బా ుంటుంది? ఆ ఆలోచనకి తనలోతానే నవ్వుకుంది కల్యాణి. ఎక్కడికని వెళ్తుంది? తను ఓ స్త్రీ. ఆ సృష్టికర్త మగవాడై పోయాడు! అందులో తనలాంటి ఆడవాళ్ళని సృష్టించి హృదయం లేనివాడినని నిరూపించు కు న్నాడు ఎంతకాలం ఈ సారరహితమైన జీ ితా న్ని సాగించాలి? ఏముంది ఈ జీ ి లో ం ర్పు? ఎప్పుడైనా ఒకేరీతిగా సాగు తుంది. తను తన జీవితంలో మార్పు ర ావాలని ఉ ద్యోగం సంపాదన ఆరంభించిన నాటినుండీ తన వాళ్ళు తన జీతం పూర్తిగా ఇవ్వకుండా ఏ ినా మిగుల్చ ుకోవడం మొదలు పెట్టింది. 'నా' అనే చింతలేని తనకూ ఈ ుడు ఆ కోరిక రావడంతో. తనకే కోరి కలు లేవనుకునే తనవాళ్ళే తనకు ఈనాడు దూరమవుతున్నారు. అయినా వాళ్ళకా అభి ప్రాయం కలిగించడం తనదే తప్పు అయినా ఈ తప్పు ప్పు పట్టికలతో, ఏం లాభం? తను కష్ట ప డి పోగుచేసిన డబ్బుతో ఎవడు వచే ్ా డు ఇందాక ఆ మ్యారేజి బ్యూరో ఆ అన్నాడు రేట్లు చాలా హెచ్చుగా



# నాకూ మొగుడున్నాడు

ఉన్నాయట. "ప్రయత్నిస్తాను" అన్నాడు– అయినా ఈ తిప్పలన్నీ కన్నవాళ్ళు పడాలి. వాళ్ళకేం చింతాలేదు. ఎందుకొచ్చిన గొడవ? తనకు పెళ్ళి అవ్వదు. అయినా పెళ్ళికాకపోతే ఏం మునిగిపోతూంది? ఈ పెళ్ళిచేసుకున్న వాళ్ళంతా సుఖపడిపోతున్నారా?– ఆఫీసర్ ఎక్స్‌ట్రాగా పనిచేయించడంతో బస్ దాటి పోగా, నడక సాగించింది కల్యాణి, ఏ రిక్షావాడు సరైన రేటు చెప్పకపోవడంతో–

ఇంకా ఎండగానే ఉంది.

ఒక్కసారి ఉలిక్కిపడింది కల్యాణి–పెద్ద కారు ఆగి ఉంది తన పక్కన.

"హేయ్ కల్యాణీ" ఎవరో కార్లోంచి ముద్దుగా పిలుస్తున్నారు – పరిచితమైన కంఠమే ఆశ్చర్యంగా చూసింది కల్యాణి. కారులోని మనుష్యులకీ తన పేరు తెలుసా?!

కిరీటంలా వేసుకున్న ముడి, చెవులకు పెద్ద పెద్ద స్టడ్స్, లిప్‌స్టిక్ వేసుకుని మెరిసి పోతున్న పెదాలు.

ఎక్కడో చూసినట్టుంది ఎవరుచెప్మా?– ఆలోచనలో పడింది.

"అరే నేను జ్ఞాపకంలేనూ? వసుంధరని" జ్ఞాపకమొచ్చింది కల్యాణికి.



ఆమధ్య లండన్‌లో జరిగిన "ప్రపంచ సుందరి" పోటీలో ఎన్నికైన మొదటి అమెరికన్ యువతి మార్జొరీ వాలెస్. 19 సంవత్సరాల ఈ మోడల్ అమ్మాయి తన వృత్తిని కొనసాగిస్తూ సినిమాల్లోకూడా నటించాలని ఉబలాట పడుతున్నది.

కారులోని బొచ్చుకుక్క భౌ! భౌ!!మంది.

"హేయ్ టామీ" స్టీరింగ్ దగ్గర కూర్చునిఉన్న వ్యక్తి అదిమాయించాడు మొరిగే ఆ కుక్కని!

"అబ్బ! మనం కలుసుకుని ఎంతకాలమయింది? రావే" అంటూ డోర్ తెరిచి ఆహ్వానించింది. కల్యాణి ఏదో ఆలోచిస్తూనే కార్లోకి అడుగు పెట్టింది.

అందమైన హైదరాబాద్ రోడ్లమీద, చక్కటి ఆకారు పూలరథంలా సాగిపోతూంది! బస్ కుదుపులతో అలసిపోయిన ఈ శరీరం మెత్తటి ఈ కారు సోఫాల్లో హాయిగా సేద తీర్చుకుంటూంది! అందుకనే అన్నారు కారుల్లో వాళ్ళని అదృష్టవంతులని!!

"ఆఁ ఇప్పుడు ఎక్కడుంటున్నావు? ఏంచేస్తున్నావు?" అడుగుతూంది.

ఆలోచనల్లో ఉన్న కల్యాణి నవ్వులాంటి నవ్వు నవ్వుతూ "ఊఁ – ఇక్కడే – ఉంటున్నాను" అంది.

"మీ వారు ఏంచేస్తున్నారు?" వసుంధర అడిగింది.

కల్యాణి చిన్నబోయింది. అందరూ ఇదే ప్రశ్న "నాకు ఇంకా మారేజి అవలేదు" లోసిలా తలవంచుకుంది కల్యాణి.

"ఓఁ" అంది వసుంధర హిందీ సినిమా హీరోయిన్‌లా.

వసుంధర దగ్గరున్న కుక్కపిల్ల భౌ! భౌ! మంది మళ్ళీ.

"ఆఁ డోన్ట్‌ఫియర్! మా టామీ ఏం అనదు–సీ డియర్ హౌ ఇట్ క్రియేట్స్ న్యూసెన్స్! ఓ నాటీ డాగ్!" తమాషాగా పెదాలు విప్పి, కుక్కతల నిమిరింది. ఈ సారి ఆ కాలభైరవుడు తోక ఊపాడు.

ఎంతమందో మనుషులకులేని అదృష్టం ఆ కుక్కకి ఉన్నందుకు కల్యాణి మనసు అను కోకుండా బాధపడింది.

వసుంధర కల్యాణివంక చూసి నవ్వుతూ "అయనే......"కొత్త పెళ్ళికూతురిలా సిగ్గు పడింది. (సారీ! అభినయించింది)

కారు డ్రైవ్ చేస్తున్న అతను ఈ సారి గట్టిగా నవ్వుతూ–"నేనే వసుంధర భర్తని" అన్నాడు తమాషాగా భుజాలు ఎగరేస్తూ.

కల్యాణి నవ్వింది. అతన్ని పరీక్షగా చూసింది. పంజాబీ వాడిలా ఉన్నాడు. ఇతగాడికర అక్క ఉండచ్చు! అందులోనూ వసుంధర కొనగలిగిందంటే ..

"ఆఁ ఏమిటే కబుర్లు" అడుగుతూంది వసుంధర.

(ఇంకావుంది)